మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నేడు మండవ కృష్ణకుమారి బాధ్యతలు 4



www.suryaa.com
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# ఆర్థిక పురోగతితో

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రతి మహిళా పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరాలి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



వివరాలు 2లో...



# 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన

- సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- నులిపురుగులతో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుంది
- చిన్నారులు, కిశోర బాలల్లో మానసిక వికాసంపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10వ తేదీన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, వివిధ శాఖల అధికారులు సమష్టి కృషితో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్రతో కలిసి ఆవిష్కరించారు. మిగతా 2లో

పిచ్చి ముదిరే జగన్ 2.0 అని

# పిచ్చికూతలు కూస్తున్నాడు



శాసనసభ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికలను కూడా కూటమి నాయకులు సీరియస్‌గా తీసుకోవాలి

అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం 6

# కోడూరు 108 వాహనం ఏమైంది.?

## ప్రజల అందుబాటులోకి ఎప్పుడొస్తుంది.?

**కోడూరు మేజర్ న్యూస్ :** మండలానికి సంబంధించి అత్యవసర సర్వీసు నిమిత్తం కేటాయించిన 108 వాహనం గత సంవత్సరం మే24న జయపురం గ్రామం వద్ద మురుక్కోడులో పడి పూర్తిగా దెబ్బతింది, అప్పటినుండి ఈ 108 వాహనం నేటి వరకు విధుల్లోకి తిరిగి రాలేదు, అని స్థానికులు అంటున్నారు. ఈ కారణం చేతనే కోడూరు మండల ప్రజలకు అత్యావసర సమయాల్లోను, రోడ్డు ప్రమాదాల సమయాల్లోను ఈ 108 వాహనం అందు బాటులో లేక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలుస్తోంది. ఏదైనా ప్రమాదం జరిగి అత్యవసరంగా ఫోన్ చేస్తే చుట్టుపక్కల మండలాల నుంచి 108 వాహనాన్ని సమకూర్చేలోపు తీవ్ర జాప్యం జరుగుతుందని దీని కారణంగా బాధితులు తీవ్ర అవస్థలు మిగతా 2లో...






తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించండి 5లో

(మొదటిపేజీ తరువాయి)

## కోడూరు 108 వాహనం ఏమైంది.?

### ప్రజల అందుబాటులోకి ఎప్పుడొస్తుంది.?

పడటంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోలేక పలువురు ప్రాణాలు కూడా కోల్పోతున్నట్టు మండలంలో పుకార్లు వినిపిస్తున్నాయి. దాదాపు సంవత్సరం క్రితం ప్రమాదానికి గురైన 108 వాహనం నేటి వరకు తిరిగి ప్రజలకు అందుబాటులోకి రాకపోవడం ప్రజలకు అత్యవసరమైన సర్వీస్ అందించకపోవడం ఏంటని ఆరా తీయగా, దీని వెనక కారణాలు ఏంటని పట్టించుకునే వారు లేకపోవడంతో అదే ప్లేస్ లో ఆకాశం రామన్న వాహనం నడుపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన అధికారుల వివరణ కోరగా వారి మాటలు వాస్తవానికి దూరంగా పొంతన లేని సమాధానాలు చెప్పడం ఇందులో ఏదో అలసత్వం అవినీతి జరిగినట్లు చక్కర్లు కొడుతున్న ఊహాగానాలు నిజమనేలా కనిపిస్తున్నాయి.

## కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా వరగాని ఏడుకొండలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ నెలలో జంగనున్న కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా బి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి, పెదకూరపాడు నియోజకవర్గం ఇంచార్జి అయిన వరగాని ఏడుకొండలు పోటీచేస్తున్నట్లు బహజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి, రాష్ట్ర కో ఆర్డినేటర్ జె. పూర్ణచంద్రరావు తెలియజేశారు. విజయవాడలోని ఓ రిసార్ట్స్ లో గురువారం జరిగిన కార్యక్రమంలో వరగాని ఏడుకొండలు అభ్యర్థి గా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో బిఎస్ పితో పాటుగా బీసీ సమన్వయ కమిటీ, బీసీ, ఎస్ సి, ఎస్ టీ, మైనారిటీ, ప్రజా సంఘాలు బలపరచడమైంది. బహుజనులు అంతా ఏకమై వారి అమూల్యమైన ఓటు బహుజన అభ్యర్థి అయిన వరగాని ఏడుకొండలుకు వేసి గెలిపించగలరని కోరారు. ఈ సందర్బంగా అభ్యర్థి ఏడుకొండలు మాట్లాడుతూ తన గెలుపు బహుజన కులాల ఐక్యత అని, నాణ్యమైన విద్య, వైద్య, ఉపాధి ప్రతి ఒక్క బహుజనులకు అందేలా కృషి చేస్తానని తన గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతి, రాష్ట్ర కో ఆర్డినేటర్ జె. పూర్ణచంద్రరావు, బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఏ. పూర్ణచంద్రరావు, కన్వీనర్ బీసీ రమణ, ప్రముఖ బీసీ నాయకులు వి ఆర్ నారగోని, బీసీ కుల నాయకులు, బి ఎస్ పి నాయకులు పాల్గొన్నారు.

## శివాలయం ఆస్తులు ఎక్కడున్నా వదలను..

### దేవస్థాన ధర్మకర్త, చైర్మన్ వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్



**నందిగామ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** పట్టణంలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంత మయ్యాయని వాటిని వెలికి తీసి ప్రభుత్వ, పోలీసు, రెవెన్యూ, స్థానిక ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సహకారంతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నానని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త చైర్మన్ వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ అన్నారు దేవస్థానం ఆస్తులు, భూములు చాలావరకు ఆక్రమణదారులు భూములు ఆక్రమించుకొని పక్కా భవనాలు, షాపులు నిర్మాణం చేశారని, కొన్ని స్థలాలు చేతులు మారాయని వాటన్నిటిని సర్వే నెంబర్లతో సహా రెవెన్యూ వారి సహకారంతో ఖాళీ చేయిస్తానన్నారు. అలాగే సర్వేనెంబర్ 822లో 5 ఎకరాల 48 సెంట్ల దేవస్థానం భూముల్లో అక్రమంగా పక్కా భవనాలు నిర్మించేసారని ఆ పక్కన స్థలాలు కూడా ఆక్రమణకు గురవుతున్న దృష్ట్యా వాటిని దేవస్థానం పరిరక్షిస్తుందన్నారు. దేవాలయాల పాలకవర్గాలు ఆలయాలు అభివృద్ధి కోసం పాటుపడాలి గాని ఆలయాల ఆస్తుల్ని కబ్జా చేసే విధంగా ఉండకూడదు అన్నారు. దేవస్థానానికి చెందిన సెంటు భూమి కూడా వదిలే ప్రసక్తి లేదని ఆ విధంగా వచ్చిన సొమ్ము ఎవరికీ కలిసి రాదని ఆ పరమశివుడి శాపం తగులుతుందన్నారు. దేవస్థాన ఆస్తుల పరిరక్షణలో తనకు కార్యనిర్వహణాధికారి బి. గంగాధర్ ,రెవెన్యూ ,పోలీస్, ఎండోమెంట్, మీడియా శాఖలు, స్థానిక శాసనసభ్యులు, ఎంపీల సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 10న జాతీయ నులి పురుగుల నిర్మూలన

(మొదటిపేజీ తరువాయి)



వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల జిల్లాస్థాయి అధికారులతో నేరుగా, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నులి పురుగులు ఉన్న పిల్లలు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుందని.. ఎక్కువగా అలసిపోతారని, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు వంటివాటితో పాటు బరువు తగ్గుతుందన్నారు. వివిధ శారీరక సమస్యలతో పాటు మానసిక వికాసం కూడా మందగిస్తుందని వివరించారు. అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా ఈ సమస్యల బారినపడకుండా చూడొచ్చన్నారు. ఈ నెల 10న 1-19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని.. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి, తమ పిల్లలు మాత్రలు తీసుకునేలా చూడాలన్నారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర (200 మి.గ్రా.), ఆపైన 19 ఏళ్ల వయసు వరకు ఒక మాత్ర (400 మి.గ్రా.) ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. అల్బెండజోల్ సురక్షితమైన మాత్ర అని.. దానిని బాగా చప్పరించి, శుభ్రమైన తాగునీటితో కలిపి మింగాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 10న మాత్రలు తీసుకోకుండా మిగిలిపోయిన వారికి ఫిబ్రవరి 17వ తేదీన మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, విద్యాసంస్థల్లో గోడపత్రికల ద్వారా నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించి.. పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేసేందుకు కృషిచేయాలన్నారు. మాత్రలు ఎలా వేయాలనే దానిపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థల్లోనూ కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. మాత్రల పంపిణీ అనంతరం చేతుల శుభ్రతపై చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు. చేతులను ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యం పరంగా చేకూరే ప్రయోజనాలను వివరించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జెడ్పీ సీఈవో కె.కన్నమ నాయుడు, డీసీహెచ్ఎస్ బీసీకే నాయక్, డీపీవో పి.లావణ్య కుమారి, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అధికారి, ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జ్ డా. మాధవి నాయుడుతో పాటు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పురోగతితో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఆదాయ సృష్టి ఆర్థిక స్వాలంబనతో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగటంతో పాటు పదిమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గొల్లపూడిలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వయం సహాయక బృందాల జిల్లా సమాఖ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేదరికాన్ని రూపుమాపేందుకు, మహిళలను ఆర్థికసాధికారత దిశగా నడిపించి వారు స్వయం సమృద్ధిని సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహా యక బృందాల మహిళలు కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు వీలుగా ఆర్థికంగా ఎదిగేందుకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న పథకాలను సద్వినియోగం చేసుకొనేలా మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు స్వయం ఉపాధి కల్పించేలా స్వయం సహాయక సంఘాల మండల జిల్లా సమాఖ్య సభ్యులకు చేతివృత్తులలో శిక్షణ అందించడంతో పాటు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. పీఎంఈ జీపీ, పీఎంఎఫ్ ఎంఈ, స్టాండప్ ఇండియా తదితరాలను ఉపయోగించుకొని ఆసక్తి ఉన్న యూనిట్‌ను ఏర్పాటుచేసి క్రమశిక్షణతో వ్యాపారం చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఈ ఏడాది 10 వేల యూనిట్ల ఏర్పాటు దిశగా అడుగులేస్తున్నామని.. వీటిలో దాదాపు 5 వేల యూనిట్లు సెర్ప్- డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏర్పాటు జరిగేలా మహిళలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణాలు పొందే విధానం, వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించుకోవడం శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదుగి మహిళా శక్తిని నిరూపించుకొవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, ఎన్ఐఆర్డీ ప్రతినిధి మురళి, మండల జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## ముచ్చినపల్లిలో రీ సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



**రెడ్డిగూడెం ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ముచ్చనపల్లి లో జరుగుతున్న రీ సర్వే వర్క్‌ని డివిజనల్ అధికారి, కె.మాధురి, రెడ్డిగూడెం తహసిల్దార్ జె. సుశీల దేవితో కలిసి పరిశీలించారు. ఆర్డీవో రైతులతో మాట్లాడుతూ రీ సర్వే వర్క్ సజావుగా జరుగులాగున చూడవలసినదిగా సర్వే టీంలకు ఆదేశించారు. రెడ్డిగూడెం గ్రామములో గల ప్రభుత్వ వైద్యశాలను కూడా తహసీల్దారు తో కలసి తనిఖీ చేసారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సందేశ్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, గంధం పుల్లయ్య, మండల సర్వేయర్ జె. మురళి, సర్వే చేయురెండు టీమ్స్, రైతులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలు పరిశీలన



**ఎ.కొండూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని డ్వామా పీడీలకు శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం తిరువూరు, ఎ.కొండూరు మండలాల్లో జరిగిన ఉపాధి హామీ పనులను పరిశీలించి లబ్ధిదారులు ఏ విధంగా లబ్ధి పొందాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పిడి ఏ రాము మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఉన్న డ్వామా పిడి లకు, డిడబ్ల్యులకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా తిరువూరు మండలంలో ఆరు రకాల పనులను, ఎ.కొండూరు మండలంలో ఉన్న పండ్ల తోటలను, అమృత్ సరోవర్, ఫాం ఫాండ్లను, రింగ్ కట్టలను, సరిహద్దు కందకాలను, ఫిష్ ట్యాంకులను, ఫామ్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ షణ్ముఖ కుమార్, అడిషనల్ కమిషనర్ శివప్రసాద్, డిప్యూటీ కమిషనర్ సునీత 26 జిల్లాల డ్రామా పథకం సంచాలకులు, క్లస్టర్ ఏపీ డీకే పార్థసారథి, ఏపీవోస్ టిఎస్, ఏపీవో రామారావు,ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సీఎస్ఐ పరిశుద్ధ పౌలు దేవాలయ ప్రారంభోత్సవం



**పెనుగంచిప్రోలు,ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** మండలంలో శనగపాడు గ్రామంలో సిఎస్ఐ నూతన చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, దేవాలయ నిర్మాణానికి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభానుకి తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, అన్నేపాగ నరసింహారావు, శనగపాడు సొసైటి మాజీ అధ్యక్షులు పారుపల్లి నాగేశ్వరరావు, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, మాదాల వీరయ్య చౌదరి, నల్లపూనేని వెంకట నారాయణ, బజారు సాయి, న్యాయవాది సామినేని రాము, శ్రావణ్,సాయి గ్రామ జనసేన నాయకులు కృష్ణ బాబు, సురేంద్ర,కీసర కరుణాకర్,చక్రధర్, సాయి,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఎస్ఐ దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :** మండలంలో శనగపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పరిశుద్ధ పౌలు సిఎస్ఐ దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని పాస్టర్ ఏసు పాదం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న అనంతరం నాయకులు, సంఘ విశ్వాసులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సహాభంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీసర సైదులు, నాయకులు రాధాకృష్ణ, ఏసురత్నం, బెంజి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మార్పును ప్రోత్సహిస్తున్న ఎంజి సేవ

## 70,000 మహిళలకు, బాలికలకు సాధికారత కల్పన గత ఏడాదిగా 1.2 లక్షల లబ్దిదారులు



**విజయవాడ ఫిబ్రవరి 06, మేజర్ న్యూస్ :** భారతదేశంలో ఆటోమోటివ్ దృశ్యంలో జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ప్రసిద్ధి చెందిన పేరు. ఇది తమ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం, ఎంజి సేవ' ద్వారా సామాజిక మార్పును ప్రోత్సహిస్తోంది. కంపెనీ యొక్క మొదటి కారు ప్రారంభమవడానికి ముందే ప్రారంభమైన ఎంజి సేవ సంప్రదాయబద్ధమైన హద్దులను మార్చే సామాజిక ఉన్నతి యొక్క కలను చిహ్నంగా నిలుస్తుంది. బాలికల చదువుకు, మహిళల సాధికారతకు ప్రత్యేకమైన ప్రాధాన్యతనిస్తూ ఎంజి సేవ విద్య, పరిశుభ్రతలను పొందడంలో ఉన్న అంతరాన్ని తగ్గించడానికి ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. కేవలం 2024లోనే, ఈ కార్యక్రమం 1.2 లక్షల లబ్దిదారుల జీవితాల పైన సానుకూలమైన ప్రభావం చూపించింది. వారిలో 70,000 మందికి పైగా మహిళలు ఉన్నారు. ఆధునిక సాధనా అవకాశాలు పొందడానికి వీలు కల్పించడం ద్వారా, ప్రారంభపు అక్షరాస్యతను ప్రోత్సహిస్తోంది, అమ్మల చదువుకు మద్దతునిస్తోంది. ఎంజి సేవ అభిలాషలను ప్రోత్సహిస్తోంది, యువ మహిళలు, వారి కుటుంబాలలో సంభావ్యతకు అవకాశం అందిస్తుంది. కార్యక్రమం యొక్క సమగ్రమైన అభివృద్ధి విధానం చదువును మాత్రమే కాకుండా వ్యక్తిగత అభివృద్ధి, సమాజంలో ఆరోగ్యం, సమీకృతం చేయడం వంటి కీలకమైన అంశాలను కూడా పరిష్కరిస్తోంది. కేంద్రీకృత జోక్యాలు విలక్షణమైన అవసరాలు కలిగిన పిల్లల కోసం సమీకృత అవకాశాలను కలిగిస్తాయి, తమ విద్యా ప్రయాణాలలో, అంతకు మించి వర్ధిల్లి, విజయం సాధించడానికి సాధికారత కలిగిస్తాయి. ఎంజి సేవ యొక్క సిద్ధాంతం, మూలాలు దీనిని ప్రత్యేకంగా నిలిపాయి. ఎన్నో కార్పొరేట్ కార్యక్రమాలు వలే కాకుండా ఎంజి సేవ ఆదేశిత సిఎస్ఆర్ టీమ్ లేదా బాధ్యతలు లేకుండా మిషన్-ప్రోత్సాహిత ప్రయత్నంగా మాత్రమే స్థాపించబడింది. వ్యాపారాలు ప్రభావవంతమైన సామాజిక మార్పుకు స్వచ్ఛందంగా తోడ్పడతాయని జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా వారి నమ్మకాన్ని ఈ విధానం ప్రదర్శిస్తోంది. వాష్ (వాటర్, శానిటేషన్, హైజీన్) వంటి కార్యక్రమాలు ద్వారా, ఎంజి సేవ ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఉన్న ప్రాంతాల్లో బహిష్టు పరిశుభ్రతను ప్రోత్సహించడం ద్వారా 16,730 మంది మహిళలు, బాలికల జీవితాలలో సానుకూలమైన ప్రభావం కలిగించింది. 100కి పైగా ప్రభుత్వ పాఠశాలల్లోని గిరిజనుల స్థానిక భాషలకు అనుగుణంగా రూపొందించబడిన వినూత్నమైన పద్ధతులను వినియోగించి ఎంజి సేవ విద్యా కార్యక్రమాలు గణితం అందుబాటులోకి తెచ్చాయి. ఈ కొనసాగుతున్న కార్యక్రమాలు 80,000కి పైగా పిల్లలకు చేరుకున్నాయి, వీరు విద్యాపరమైన అడ్డంకులను అధిగమించేలా వారికి సాధికారత కలిగించాయి.

ఎంజి సేవ ప్రయాణాలు లబ్దిదారులకు మార్గదర్శకత్వంవహించి, సలహాలు ఇవ్వడానికి తమ పని వేళలకు మించి శ్రమించిన జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా వారి ఉద్యోగుల యొక్క అంకితభావంతో ప్రోత్సహించబడ్డాయి. వారు వ్యక్తిగతంగా పిల్లలు, మహిళలతో నిమగ్నమై, పరస్పర జోక్యాలు, సలహాలు అందిస్తూ, కార్యక్రమాలను కొనసాగించడానికి క్రౌడ్-ఫండింగ్ మద్దతు కూడా అందించారు. లోతైన, వ్యక్తిగత, దీర్ఘకాల ప్రభావాలను నిర్ధారించిన ఈ ప్రత్యక్షమైన విధానం ఎంజి సేవను ప్రత్యేకంగా నిలిపింది. ఎంజీ డీలర్ భాగస్వాములు తమ డీలర్ షిప్ ఆపరేషన్ లకు మించి తమ మద్దతును విస్తరించడం ద్వారా ఈ మిషన్ ను విస్తృతం చేయడంలో కీలకమైన బాధ్యతవహించారు. వారు నిధులు సమకూర్చడం, కార్యక్రమంలో పాల్గ1నడం, సేవలు అందని ప్రజల కోసం నేరుగా సంరక్షణవహించడం ద్వారా చురుకుగా తోడ్పాటు అందించారు. కలిసికట్టుగా, ఉద్యోగులు, డీలర్ భాగస్వాములు ఎంజి సేవ యొక్క కీలకమైన సిద్ధాంతంతో అనుసంధానం చెందిన అర్ధవంతమన సామాజిక మార్పు యొక్క సంస్కృతిని ప్రోత్సహించారు. ఎంజి సేవ తమ చేరిక విస్తరణను కొనసాగిస్తుండటం వలన, దీని ప్రతిష్ఠాత్మకమైన లక్ష్యం స్పష్టంగా ఉంది: ఆలోచనాత్మకమైన, ప్రబావవంతమైన కార్యక్రమాల ద్వారా వ్యవస్థాపరమైన సమస్యలను పరిష్కరించడం ద్వారా మరింత లక్షలాది మందికి సాధికారత కల్పించడం.

# వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయకండి...

## జిల్లా అధికారులకు సూచించిన బూరగడ్డ వేదవ్యాస్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పెడన నియోజవర్గంలో రానున్న వేసవికాలంలో తాగునీటి ఏద్దడి లేకుండా చూడాలని, మాజి డిప్యూటీ స్పీకర్ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ జిల్లా అధికారులను కోరారు. నియోజకవర్గంలోని తీర ప్రాంతమైన కృత్తివెన్ను బంటుమిల్లి మండలాల్లో తాగునీటి కొరత ఉండే అవకాశం ఉంది అన్నారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ముందుగానే ఆయా గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని చూపించారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో మంచినీటికి చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. సకాలంలో కాలువలకు నీళ్లు వదిలి మంచి నీటి చెరువులు నింపి తాగునీటికి ఇబ్బంది ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులును వ్యాస్ కోరారు. అధికారులు వెంటనే స్పందించి తాగునీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని బూరగడ్డ జిల్లా యంత్రాంగన్ని కోరారు.

# నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్యఅతిథులుగా ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్

## టైటిల్ గెలుచుకునేది ఎవరు? - ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!

**అమరావతి, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరింత వినోదం అందించేందుకు సిద్ధమైంది. ఆరంభం నుంచి మనసుని హత్తుకునే పాటలు, అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు పాపులర్ షో సరిగమప సీజన్ 16- ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలేకు చేరుకుంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో కొనసాగుతున్న సరిగమప 16 సీజన్ చివరి అంకానికి చేరుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ముఖ్య అతిథులుగా ఉత్కంఠగా సాగిన సరిగమప సీజన్ -16 ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే, ఫిబ్రవరి 9 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో! ఈ సీజన్కి ప్రముఖ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సీజన్లో ఎంపికైన గాయనీగాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలొడీస్ మూడు జట్లుగా పోటీపడ్డారు. ఈ జట్లకు ప్రముఖ గాయకులు రేవంత్, రమ్య బెహర, అనుదీప్ దేవ్ మెంటర్లుగా వ్యవహరించారు. మెంటర్స్ మార్గదర్శకత్వంలో సోలో, డ్యూయెట్, గ్రూప్ యాక్ట్స్ వంటి క్లిష్టమైన రౌండ్లను




ఎదుర్కొని ఆరుగురు కంటెస్టెంట్స్ గ్రాండ్ ఫినాలేకు చేరుకున్నారు. ఆరంభం నుంచీ అద్భుతమైన ప్రదర్శనలతో రాణిస్తున్న సాత్విక్, మేఘన, వైష్ణవి, మోహన్, అభిజ్ఞ, మానస ఫినాలేకు చేరుకుని టైటిల్ బరిలో నిలిచారు. ఈ ఆరుగురు సరిగమప 16-ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్ కోసం పోటీపడనున్నారు. ఉత్కంఠగా సాగనున్న ఈ గ్రాండ్ ఫినాలేకు తండేల్ చిత్ర బృందం నుంచి హీరో నాగచైతన్య, హీరోయిన్ సాయి పల్లవి, నిర్మాత అల్లు అరవింద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంతేకాదు సీనియర్ నటి రాధ, హీరో విశ్వక్ సేన్ ఈ ఫినాలే ఎపిసోడ్కి హాజరై ఫైనలిస్ట్లో ఉత్సాహం నింపారు. ప్రముఖ గాయని మంగ్లీ ప్రత్యేక ప్రదర్శన ఇవ్వగా, సీరియల్ నటులు నిసర్గ గౌడ, ప్రీతి శర్మ, అభినవ్, సంగీత, పృథ్వీ, సాయికిరణ్ హాజరై ఫైనలిస్టులకు తమ మద్దతు తెలిపారు. రసవత్తరంగా సాగే ఈ గ్రాండ్ ఫినాలేలో ఫైనలిస్టులు పలు మ్యూజికల్ రౌండ్లలో పోటీపడి ప్రేక్షకులను అలరిస్తారు. ఈ గ్రాండ్ ఫినాలేలో గెలిచిన కంటెస్టెంట్ సరిగమప 16-ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ టైటిల్తోపాటు పదిలక్షల నగదుని కూడా గెలుచుకోనున్నారు. హోరాహోరీగా సాగే ఈ సంగీత సమరంలో నిలిచి గెలిచేదెవరో తెలుసుకోవాలంటే తప్పకుండా చూడండి సరిగమప 16- ది నెక్ట్సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ ఫినాలే మీ జీ తెలుగులో మాత్రమే..



## మరణించిన హోంగార్డుల కుటుంబానికి ఆర్ధిక సాయం

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర హోంగార్డు యూనిట్ లో హోంగార్డ్ (హెచ్.జి. నెం 07) కె నాగేశ్వరావు విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించారు. మరణించిన హోంగార్డు నాగేశ్వరావు కుటుంబానికి ఆర్ధిక సహాయంగా రూ. 5 లక్షల నగదు చెక్కును గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు చేతులమీదుగా నాగేశ్వరావు భార్యకి అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి. సరిత, హోంగార్డు ఆర్.ఐ. కె.సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 20 మంది వ్యక్తులకు జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను సంబంధిత కోర్ట్ లో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి లెనిన్ బాబు మొత్తం 20 మందిలో 05 మందికి ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మిగిలిన 15 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తెలియజేశారు.

## కోళ్లు అధికంగా మృత్య వాత పడితే పశువుల హాస్పిటల్‌కి తెలియచేయాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కోళ్లు అధికంగా మృత్యువాత పడుతుంటే వెంటనే దగ్గర్లో ఉన్న పశువుల ఆసుపత్రి సిబ్బందికి తెలియచేయాలని ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు బి.సాంబశివరావు గురువారం ఒక ప్రకటనలో కోరారు. అవనిగడ్డ నాగాయలంక కోడూరు మండలాలలోని కోళ్ల ఫారాల యజమానులకు రైతులకు పలు సూచనలు చేశారు. ఆకస్మికంగా గాని అధికంగా గాని కోళ్లు చనిపోయినట్లు అయితే వెంటనే మీ దగ్గరలో ఉన్న పశువుల ఆస్పుటల్ సిబ్బందికి తెలియజేయాలన్నారు మీ కోళ్ల ఫారాల్లో తగిన శానిటేషన్ చర్యలు తీసుకొని వ్యాధులు రాకుండా కాపాడుకోవాలని ఆయన కోరారు, ఏమైనా సమస్యలు తలెత్తినప్పుడు 8333044812. ను సంప్రదించాలని అవనిగడ్డ వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు,

## ప్రతి శనివారము వాడపల్లికి స్పెషల్ సర్వీస్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రతి శనివారం అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి వాడపల్లి ఏడువారాల వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డిఎం కె హనుమంతరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు డిపో నుండి ప్రతి శనివారం ఉ.03.30 గంటలకు ప్రసిద్ధ గాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం తో పాటు ఇంకా ర్యాలీ, పెనుగొండ వాసవి అమ్మవారి దేవాలయాలు కూడా సందర్శిం చు విధంగా సర్వీస్ నడుపుతున్నట్లు చెప్పారు. అవనిగడ్డ నుండి మచిలీ పట్నం, బంటుమిల్లి మీదగా వాడపల్లి వెళ్లి,తిరుగు ప్రయాణం దర్శనాలం తరం బయలుదేరి రాత్రి 8.00 గంటలకు అవనిగడ్డ చేరుతుందన్నారు..ఈ సర్వీస్ నకు రిజర్వేషన్ సదుపాయం కలదు అని సర్వీస్ నెంబర్.95090 ఒక్కరికీ చార్జి రూ.560/-, కావున ఈ సర్వీసును వినియోగించుకొని వాడ పల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకోగలరు అని కోరారు మరిన్ని వివరాలకు9959225466,7382899427 కు ఫోన్ చేసి తెలుసుకోగలరని సీటు రిజర్వేషన్‌కై 70363 35079 సంప్రదించగలరు.

## నేటి నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ ఉత్సవాలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ 47వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈనెల ఏడో తేదీ అత్యంత వైభవంగా జరగనున్నాయి. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కలశ ప్రతిష్ట, అఖండ జ్యోతి, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణము అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఎనిమిదవ తేదీ సహస్ర నామార్చనలు, శ్రీ స్వామివారి గ్రామ ఊరేగింపు జరుగనున్నాయి. తొలిరోజు రాత్రి బ్రహ్మంగారి కళ్యాణం హరికథా కాలక్షేపం ఏర్పాటు చేశారు.

## నేడు మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా మండవ కృష్ణకుమారి బాధ్యతలు







**నందిగామ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** ఇటీవల మున్సిపల్ చైర్మన్ ఎన్నికైన మండవ కృష్ణకుమారి నేడు 11 గంటలకు బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. చైర్పర్సన్ ఎన్నిక సహకరించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కు, తోటి కౌన్సిలర్లకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు మరొకసారి అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో కూటమి నేతృత్వంలో నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్తామన్నారు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అందరి సహకారం తో నందిగామ అభివృద్ధికి కృషి చేస్తాను అన్నారు. చైర్మన్ కృష్ణకుమారి భర్త మండవ శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు గా ఉన్నారు. నందిగామ మండలం రుద్రవరం స్వగ్రామానికి చెందిన శ్రీనివాసరావు 1983 విద్యార్థి దశ నుంచి తెలుగుదేశం పార్టీ అభిమానిగా ఉండేవారు. గతంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గా, పట్టణ పార్టీ అధికార ప్రతినిధిగా, జిల్లా తెలుగు యువత నాయకులుగా పదవులు నిర్వహించారు. జగన్ ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలో కీలకంగా వ్యవహరించి అక్రమ కేసులో 20 రోజులు జైలు జీవితం గడిపారు. అంతేకాకుండా నందమూరి బాలకృష్ణ సంఘం నాయకుడిగా ఉండి ప్రతి సినిమా రిలీజ్‌కి తన అభిమానాన్ని చాటుకునేవారు. శ్రీనివాసరావు వదిన మండవ వరలక్ష్మి మున్సిపల్ చైర్మన్ గా చేస్తూ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు. కృష్ణకుమారి శ్రీనివాస్ దంపతులకు అఖిల సాయి, చోక్రసాయి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత కొన్ని రోజులుగా నందిగామ మున్సిపల్ చైర్మన్‌గా ఎవరు అని ఉత్కంఠంగా సాగిన ఎన్నికలకు ఎట్టకేలకు తెరపడింది. మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు రాజకీయ నాయకులకు నాయకురాలిని నమ్ముకున్న కార్యకర్తకు ఎప్పుడు అన్యాయం జరగదనే విధంగా మరో కొత్త పేరుతో అనూహ్యంగా కౌన్సిలర్ మండవ కృష్ణకుమారి ని చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశాల పట్టణ అభివృద్ధి దిశగా ముందుకెళ్తామని చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి శ్రీనివాస్ తెలిపారు.



## స్కూల్ పిల్లలతో వాహనాలు నడిపే డ్రైవర్లు భద్రతా నిబంధనలు పాటించాలి



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 06 మేజర్ న్యూస్ :** స్కూల్ పిల్లలతో వాహనాలు నడిపే బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.వి.ఎన్ రాజు అన్నారు. రోడ్డు భద్రత నియమాలను, రవాణా చట్టాలను పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎంవి నారాయణరాజు తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం జగ్గయ్యపేట వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లతో పట్టణంలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం వద్ద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవి ఐ నారాయణ రాజు మాట్లాడుతూ స్కూలు పిల్లలతో బస్సులు నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. స్కూలు పిల్లలు ప్రయాణించే బస్సుల కండిషన్ పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాలం తీరిన బస్సులతో స్కూలు పిల్లలను తరలించరాదని భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్కూలు పిల్లలతో ప్రయాణించే బస్సుల డ్రైవర్లకు పలు రకాల సూచనలు సలహాలు ఎం వి ఐ నారాయణరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయచంద్ర, కార్యాలయ సిబ్బంది డ్రైవర్ సురేష్ ప్రైవేట్ స్కూల్స్ బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



### రేపే హైందవ చైతన్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** హైందవ చైతన్య కార్యకర్తల సమావేశం ఈ నెల 8 న నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ ఉమ్మడి కృష్ణ జిల్లా మఠమందిర్ సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ తెలిపారు. గురువారం స్థానిక లక్ష్మీనారాయణ స్వామివారి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ మండల పరిధిలోని వేకనూరు గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భుముగా ఉదయం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని విశేషంగా అలంకరిస్తారన్నారు. అనంతరం హైందవ చైతన్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరుగుతుందని, దీవి కృష్ణమాచార్యులు, జి.వి నగరాయులు పర్యవేక్షణలో జరిగే ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా పూడివాడ వేణుగోపాలస్వామి దేవస్థాన సేవా ప్రమాదితులు శ్రీమాన్ మొవ్వారఘుశేఖరప్రసాద్, విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రముఖ్ లింగం బసవ శంకర్రావు, మోపిదేవి మండల తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మచార్యులు గరికిపాటి వీరాంజనేయులు, అవనిగడ్డ ప్రఖండ ప్రముఖ్ కమ్మిలి సుబ్రహ్మణ్యం, మోపిదేవి ఖండ అధ్యక్షులు అర్జా ఏడుకొండలు, పాల్గొనే ఈ కార్యక్రమంలో హైందవ చైతన్య ముఖ్య కార్యకర్తలు భారీగా పాల్గొనే ఈ కార్యక్రమంలో జయప్రదం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన నూకానమ్మ యాదవ్



**నందిగామ, జనవరి 9, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు కి కూటమి ప్రభుత్వానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ ధన్యవాదములు తెలిపారు. గురువారం నాడు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలలో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేబినెట్ ఆమోదం. చాలా చాలా సంతోషంగా ఆనందంగా ఉంది. బిసిల నెత్తిమీద పాలు పోశారు చంద్రబాబు కేబినెట్ లో 34 శాతం రిజర్వేషన్ కల్పించాలి అని నిర్ణయించారు. ఎన్నికలముందు మాకు (జాతీయ బిసి సంక్షేమ సంఘం మన టీమ్ కి ఇచ్చిన )హామీ నెరవేర్చారు బిసిలకు రక్షణ చట్టం గురించి మంత్రి వర్గం లో చర్చ, చట్టసభల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించండి, జనాభ దమాషా ప్రకారం, కులగణన గురించి కేంద్రానికి చంద్రబాబు లేకరాయడం మంత్రి వర్గం ఆమోదం తెలిపారు. బడుగు బలహీన వర్గాల అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు కచ్చితంగా బిసిలకు మంచి జరుగుతుంది పదవులు హోదా వస్తాయి. బిసి జాతికి మంచి జరుగుతుంది ప్రభుత్వ నుండి వచ్చే ఫలాలు జాతికి అందుతాయ్ అని బీసీలు అందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

### వేరువేరుగా తడి చెత్త పొడి చెత్త సేకరణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం 30వ డివిజన్ లో తెదేపా కార్యదర్శి పిప్పళ్ళ వెంకన్న,వార్డ్ ప్రెసిడెంట్ వడ్లమూడి సుబ్బారావు చొరవతో మున్సిపల్ సిబ్బంది తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరిస్తున్నారు. దీనిపై వెంకన్న శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. గాజు పెంకులు, క్యారీ బ్యాగుల వల్ల పశువులకి హాని జరిగే ప్రమాదం ఉందని తెలియజేశారు. అంతేకాకుండా క్యారీ బ్యాగ్ ల వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని సాధ్యమైనంతవరకు క్యారీ బ్యాగులు వాడకం తగ్గించాలని వార్డులో ప్రజలకు ఆయన తెలియజేశారు.

### రిపోర్టర్ సుగుణశేఖర్‌ని పరామర్శించిన ఎమ్మెల్సీ



**నందిగామ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** గుండెపోటు కారణం గా విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ (హార్ట్ అండ్ బ్రెయిన్)లో చికిత్స పొందుతున్న నందిగామ విలేఖరి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెలది సుగుణ శేఖర్ రావుని శాసన మండల సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పరామర్శించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిని పై డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

### నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ :** మండలంలోని శనగపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పరిశుద్ధ పౌలు సి ఎస్ ఐ దేవాలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యలు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. అనంతరం దైవ సేవకులు, ప్రసంగీకులు పాస్టర్ యు.ఏసుపాదం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో నాయకులు, సంఘ విశ్వాసులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కీసర సైదులు, నాయకులు రాధాకృష్ణ, ఏసురత్నం, బెంజి, చంటి తదితరులు పాల్గొన్నారు.

### ఖో- ఖో విజేతలను అభినందించిన పెద్దలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** ఖో- ఖో సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలవడం అభినందనీయమని ఖో - ఖో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు యలవర్తి శ్రీనివాస్, మద్దినేని సత్యప్రసాద్ పేర్కొన్నారు. 84వ గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ ఆటల పోటీలు ఈనెల 4, 5వ తేదీల్లో ఘంటసాల మండలంలోని గోగినేనిపాలెంలో జరిగాయి. ఖో-ఖో పోటీలలో ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో విజేతలుగా నిలిచారు. ఎస్పిఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖోఖో సంఘ అధ్యక్ష కార్యదర్శులు యలవర్తి శ్రీనివాస్, మద్దినేని సత్యప్రసాద్లు మాట్లాడుతూ ఈ గ్రిగ్ మెమోరీ ఆటల పోటీలలో గుడివాడ విద్యార్థులు దాదాపుగా 24 సార్లు విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ విద్యాశాఖ డివిజనల్ అధికారిని ఐ.పద్మారాణి, డిసిబి కార్యదర్శి ఎస్ కె. జాన్సాహెబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఇన్చార్జ్ ప్రధానో ఉపాధ్యాయురాలు వేములపల్లి ఝాన్సీలక్ష్మీ, పిఇటి మదకా ప్రసాద్, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమాలు







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా గురువారం భవానీపురం ఎస్.డి.యం. వై.ఆర్.ఆర్ హైస్కూల్‌లో ట్రాఫిక్ మీద అవగాహన కల్పించు కార్యక్రమంలో భాగంగా స్కూల్ యాజమాన్యం, వీడు స్వచంద సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కయక్రమంలో ఎస్. వి.రాజశేఖర్‌బాబు, ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమీషనర్ వారి ఉత్తర్వులు అనుసరించి, ట్రాఫిక్ డీసీపీ ఆదేశాలు, ట్రాఫిక్ ఏడీసీపీ సూచనల మేరకు ఒకటవ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ పి. శివరామ క్రిష్ణ పాల్గొని రహదారి భద్రత నియమాల గురిచి అనగా ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించుట వలన వారి విలువైన ప్రాణములు కాపాడుకోవాలని విన్నవించుచూ, అవగాహన కల్పిస్తూ, రోడ్డు మీద ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు పై ఏర్పాటు చేసిన వేగ పరిమితి, ప్రవేశము నిషిద్దము, పార్కింగ్ నిషేదము, వాహన పార్కింగ్ ప్రదేశము, ఇతర సమాచార సూచిక బోర్డు లను అనుసరించి



సురక్షితముగా వాహనములు నడపాలని తెలిపినారు. అదే విధముగా పాఠశాల విద్యార్ధులను తీసుకొని వచ్చు వారి తల్లితండ్రులు కూడా విధిగా శిరస్త్రాణం ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని పేరెంట్స్ మీటింగ్ లో తెలియ పర్చవలసినదిగా తెలిపారు. అదేవిధముగా నున్న గ్రామంలో అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఐడిఎస్ రాజు, నున్న శాంతి భద్రతల పోలీస్ స్టేషన్ వారితో కలిసి నున్న గ్రామం చెరువు సెంటర్ వద్ద రహదారి భద్రత నిభందనలపై రెడియంట్ పబ్లిక్ స్కూల్ విద్యార్ధులకు అవగాహన సదస్సు నిర్వహించినారు. విద్యార్ధులకు రహదారిపై ఉండే సమాచార సూచిక బోర్డుల యొక్క ఉపయోగం గురించి, శిరస్త్రాణం ధరించుట వలన కలిగే రక్షణ గురించి, రోడ్డుపై ప్రయాణించినప్పుడు రోడ్డు పై వేయబడిన మార్కింగ్ గుర్తుల గురించి, సిగ్నల్ లైట్స్ ఫంక్షన్ గురించి వివరించినారు. అదే విధముగా పాఠశాల విద్యార్ధులను తీసుకొని వచ్చు వారి తల్లితండ్రులు కూడా విధిగా శిరస్త్రాణం ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని పేరెంట్స్ మీటింగ్‌లో తెలియపర్చవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం వారు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# పరమేశ్వరునికి పట్టువస్త్రాలు సమర్పణ



**అమరావతి మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మిక సేవకులు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్.ఆంజనేయులు జన్మస్ధలం అయిన నెల్లూరు జిల్లా, కావలి తాలూకా చినక్రాక గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పర్వత వర్ధని సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో వుంటున్న ఆధ్యాత్మిక సేవకులు సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు కావలిలో వున్న తన మేన కోడలు అనంతరాజు శారద చేతుల మీదుగా స్వామి వారికి, పార్వతీ దేవికి మరియూ పరివార దేవతలకు పట్టువస్త్రాలను సమర్పించారు. చినక్రాక దేవాలయ కార్య నిర్వాహకులు గుండు ప్రభాకర రావు, గొర్రెపాటి ప్రభాకర రెడ్డి శారద చేతుల మీదుగా పట్టువస్త్రాలను అందుకున్నారు.తమ పూర్వీకులు అందరూ చినక్రాక గ్రామంలో జన్మించారని తాను కూడా ఇక్కడ జన్మించిన చివరివాడను అని ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు పేర్కొన్నారు.తమ పూర్వీకుల పేరు శాశ్వతంగా నిలిచేవిధంగా ఈ గ్రామంలో వున్న శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయం,శ్రీ గంగా పర్వత వర్ధనీ సమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఎస్. ఎస్. ఆర్.ఆంజనేయులు వెల్లడించారు.

# తడి,పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించండి

## గార్బేజ్ బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టండి

## సీసీ కెమెరాల నిఘాతో పర్యవేక్షించండి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.



**పెడన, మేజర్ న్యూస్ :** తడి పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛతహే సేవ లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పెడన మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న శానిటేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ గోపాల రావుతో కలిసి ఉదయాన్నే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తడి పొడి చెత్త వేరు చేసే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తరచూ రహదారులపై చెత్తను కుప్పలుగా వేసే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆయా చెత్తకుప్పలను తొలగించి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అవసరమైతే సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఉంచాలన్నారు. శుభ్రం చేసినప్పటికీ అదే ప్రాంతంలో తిరిగి చెత్త వేయడంపై తగిన కారణాలను పరిశీలించుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి తడి పొడి చెత్త పై అవగాహన లేకపోవడం, మున్సిపల్ అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడం కారణం కావచ్చు అన్నారు. ఎక్కడపడితే అక్కడ విచక్షణా రహితంగా డ్రైనేజీలలోను, రహదారులపైన చెత్తను వేసే వారికి శానిటేషన్ సిబ్బంది అవగాహన కల్పించాలని, అయినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు లేకపోయినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదనే భయం వారిలో కల్పించాలన్నారు. మనిషి ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు వీలు కల్పించే స్వచ్ఛత ప్రాధాన్యాన్ని వారికి వివరించాలన్నారు. మనం నివసించే పరిసరాల పరిశుభ్రత లాగే మన పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచు కుందామనే భావన వారిలో కల్పించాలని మున్సిపల్ అధికారులు సిబ్బందిని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. అనంతరం స్థానిక బ్రహ్మపురములో జరగబోయే చౌడేశ్వరి దేవి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం గోపాలరావు, సచివాలయ సిబ్బంది,శానిటేషన్ ఇన్స్పెక్టర్, శానిటేషన్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.





### బట్ట జ్ఞానకోటయ్య ప్రజా పరిషత్ హై స్కూల్‌కు

## 1989-90 పూర్వ విద్యార్థుల నగదు వితరణ

**పెడన, మేజర్ న్యూస్:** స్థానిక బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవ తరగతి విద్యాభ్యాసం అభ్యసించిన పూర్వ విద్యార్థులు1989 - 90 బ్యాచ్ ఇటీవల 29 - 12 - ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆ కార్యక్రమం నిర్వహణ అనంతరం మిగిలిన నగదును సుమారు లక్ష ఆరువేల రూపాయలు సప్తగిరి గ్రామీణ బ్యాంకులో డిపాజిట్ చేసి ఆ యొక్క పత్రాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ కుమార్‌కు అందించామని తెలిపారు. ఈ మొత్తాన్ని హైస్కూల్లో ప్రతి సంవత్సరం పదో తరగతి మెరిట్ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ పురస్కారాలను వడ్డీ పై వచ్చే మొత్తంతో అందించే విధంగా ప్రోత్సాకర బహుమతులు విద్యార్థులకు అందించాలని కోరామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని 35 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు చేసిన సహాయానికి 89- 90 బ్యాచ్ పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 89 - 90 పూర్వ విద్యార్థులు ఉన్నారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి ఓటు వేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం మచిలీపట్టణం నియోజకవర్గం కార్యాలయం లో,గొర్రిపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ,కుంచె నాని,ఎండీ అలియాస్ పాషా, తలారి సోమశేఖర్,దాసరి సూర్యనారాయణ, ఆద్వర్యంలో ది.27 /02 /2025వ తేదీన జరగబోయే, యం ఎల్ సీ,ఓటర్ల జాబితా క్లస్టర్, యూనిట్ ఇంచార్జి వారీగా విడుదల చేశారు.పట్టభద్రుల ఓటుని కూటమి అభ్యర్థి అయినా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి ఓటు వేసే విధంగా చూడవలెనను,అని నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిచ్చి ముదిరే జగన్ 2.0 అని పిచ్చి కూతలు కూస్తున్నాడు





**శాసనసభ ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికలను కూడా కూటమి నాయకులు సీరియస్ గా తీసుకోవాలి**

**అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజా అఖండ విజయం సాధించడం ఖాయమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ స్పష్టం చేశారు.. కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ నియోజకవర్గంలో జరిగిన కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ పాల్గొన్నారు. పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికలకి సంబంధించి అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకుడిగా నన్ను నియమించినందుకు కృతజ్ఞుడనని గతంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఇక్కడ కూటమి అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్ విజయం సాధించారో అదే స్థాయిలో ఆలపాటి రాజా కూడా విజయం సా ధించాలని పట్టాభిరామ్ కోరారు.. యువకుడిగా ఉన్నప్పుడే రాజకీయాలలోకి వచ్చి వరుసగా తెనాలి తెలుగుదేం పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా గెలవడమే కాకుండా మొన్న జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి కోసం తన సీటును వదులుకున్న గొప్ప వ్యక్తి ఆలపాటి రాజాగారని అలాంటి గొప్ప నాయకులు శాసన మండలిలో ఉండటం మనకి,ప్రజలకి చాలా అవసరం అని పట్టాభి రామ్ తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచాక మనకి ఎదురవు తున్న మొదటి పరీక్ష ఈ ఎమ్మెల్సీ ఎన్నికలన్న సంగతి గుర్తు పెట్టుకోవాలని పట్టాభి రామ్ అన్నారు. ఆలపాటి రాజాని ఈ ఎన్నికల్లో అత్యంత మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మూడు పార్టీలకి చెందిన కూటమి నాయకులకి ఉందనీ పట్టాభిరామ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అనేక వర్గాల ప్రజలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక విధంగా ఇబ్బంది పడ్డారో అందరికీ తెలిసిందేనని అందుకే ఈ ఏడునెలల్లోనే యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించే లక్ష్యంగా అడుగులు వేసారన్న సంగతి అందరికీ తెలియ చేయాలనీ పట్టాభిరాం కోరారు..గత పాలకుల చెరలో నుంచి రాష్ట్రాన్ని విడిపించి అభివృద్ధి పరంగా ఏ విధంగా నిలబెట్టాం అనే విషయాన్ని పట్టభద్రులు అందరికీ తెలియచేస్తే ఈ ఎన్నిక ఏకపక్షం అయి తీరుతుందనీ పట్టాభిరామ్ తెలిపారు.. శాసన సభకు రాని పులివెందుల పిల్లి ప్రెస్ ముందుకు వచ్చి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నాడనీ పైగా జగన్ 2.0 నీ చూస్తారు అంటున్నాడని అంటే పిచ్చివాడిగా మారిపోయిన జగన్నీ చూస్తారని అర్ధం అని పట్టాభిరామ్ మండిపడ్డారు.. గత ప్రభుత్వంలో పాలకులు చేసిన ఒత్తిడులకు తట్టుకోలేక లులు మాల్ అలాగే కొన్ని పెద్ద పెద్ద కంపెనీలు తరలివెళ్ళిపోయాయని కానీ ఇప్పుడు వారంతా మళ్ళీ ఏపీ కి రావడానికి మొగ్గు చూపుతున్నాయని పట్టాభి రామ్ తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కానీ, పోలవరం కానీ,రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల విషయంలో కానీ ఇలా రాష్ట్రం అన్నీ విధాలుగా అభివృద్ధి దిశగా దూసుకు పోతుందనీ, ఇచ్చిన హామీలు అన్నీ కూడా ఒక్కొక్కటిగా అన్నీ వర్గాల ప్రజలని ఆకట్టుకునేలా నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామనీ పట్టాభిరాం తెలిపారు..కొన్ని నెలల్లోనే 6 లక్షల పెట్టుబడులు తీసుకువచ్చారనీ అలాగే గతంలో వెనుకబడిన రంగాలన్నిటిలో కూడా ముందుకు వెళ్తున్నామనీ ఇవన్నీ యువతకి తెలియచేయాలనీ పట్టాభిరాం స్పష్టం చేశారు. చిన్నపాముని అయినా కూడా పెద్ద కర్రతో కొట్టాలి అన్నట్టు ఈ ఎన్నికలు కూడా సీరియస్ గా తీసుకుని శాసనసభ ఎన్నికల స్థాయిలోనే అఖండ మెజారిటీ తో గెలవాలనీ అందుకోసం ప్రతి ముప్పయి మంది ఓటర్లకు మనం ఏర్పాటు చేసిన కోఆర్డినేటర్ కష్టపడి ప్రతి ఓటు ఆలపాటి రాజా కి పోలయ్యేలా బాధ్యత తీసుకోవాలని దాంతో పాటు ఒకటికి రెండు సార్లు ఫోన్లోనూ,వ్యక్తిగతంగా మాట్లాడితే చాలా సునాయసంగా గెలుపొందవచ్చునీ పట్టాభి రామ్ తెలిపారు..గ్రాడ్యుయేట్ లకి సంబంధించిన వివిధ సంఘాల నాయకులతో, ఉపాధ్యాయ సంఘాల నాయకు లతో అలాగే ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారితో కూడా కోఆర్డినేట్ చేసుకుని ముందుకు వెళ్ళాలనీ పట్టాభి రామ్ ఆదేశాలు జారీ చేశారు..అలాగే బూత్ లెవెల్ స్థాయి నాయకులు అందరూ కూడా ఓటర్లు లిస్ట్ ప్రిపేర్ చేసుకొని ఎన్నికలు ముగిసేంత వరకు అన్ని జాగ్రత్తగా పర్యవేక్షించాలనీ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కోరారు..ఈ సమావేశంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్, అవనిగడ్డ నియోజక వర్గ పరిశీలకుడు కొమ్మారెడ్డి పట్టాభి రామ్,నియోజక వర్గ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు,చల్లపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మొర్ల రాంబాబు,నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మినారాయణ(చంటి), ఘంటసాల మండల పార్టీ అధ్యక్షుడు చౌదరి బాబు,మోపిదేవి మండల జడ్పీటీసీ మెడ బలిమి మల్లిఖార్జున రావు,కృష్ణా జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణ లత , జనసేన సీనియర్ నాయకులు మత్తి వెంకటేశ్వరరావు,జనసేన నాయకులు గుడివాడ నరహరి, కోడూరి మండల జనసేన అధ్యక్షులు మర్రె గంగయ్య, పాల్గొన్నారు.



## మంత్రి కొల్లు రవీంద్రని ముఖ్య అతిథిగా ఆహ్వానించిన నేషనల్ బీచ్ కబడ్డీ ప్రతినిధులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నంలో ఏప్రిల్ 24, 25, 26, 27 తేదీల్లో జరిగే బీచ్ ఫెస్టివల్ వేడుకలలో నిర్వహించే బీచ్ కబడ్డీ, కయాకింగ్ క్రీడలకు ముఖ్య అతిథిగా రావలసిందిగా నేషనల్ బీచ్ కబడ్డీ ప్రతినిధులు,సీ కాయాక్ ప్రతినిధులు మంత్రి కొల్లు రవీంద్రని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.కార్యక్రమంలో సీ కాయాకింగ్ ప్రతినిధులు దావులూరి శ్రీధర్ బాబు, ఎల్ కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు కె.పి.రావు, అర్జున్ రావు, ఆంధ్రా కబడ్డీ ప్రతినిధులు వెంకటరామిరెడ్డి, సుబ్బరాజు, కృష్ణా ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సెంట్రల్ జోన్ జూనియర్ వాలీ బాల్ విజేతలుగా గుడ్లవల్లేరు ఏ.ఏ.ఎన్.ఎమ్. & వి.వి.ఆర్.ఎస్.ఆర్ హైస్కూల్ విద్యార్థులు




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 4, 5 తేదీలలో అవనిగడ్డ జోన్ లోని గోగినేనిపాలెం ఎన్.జి. రంగా జిల్లా పరిషత్ స్కూల్లో జరిగిన 84 వ గ్రిగ్ మెమోరీయల్ ఉమ్మడి కృష్ణా జిల్లా సెంట్రల్ జోన్ జూనియర్ బాలుర వాలీబాల్ పోటీలో సెంట్రల్ జోన్ విజేతలుగా, అంతకు ముందు గుడివాడలో జరిగిన సబ్ జోన్ లెవెల్ లో కూడావిజేతలైన విద్యార్థులు వి. పీటర్సన్ ( కెప్టెన్), కె.సాయిగోపాల్,ఎస్. పార్ధు శ్రీ సాయి, ఎస్. సాత్విక్, బి. రాకేష్, కె.వెంకట బాలాజీ, కె.నవదీప్, ఎస్. థమన్, పి.ఇ.టిలు పి. భూపాల్ రెడ్డి, రాధలకు స్కూల్ మేనేజ్మెంట్, డైరెక్టర్ శ్రీనివాస మూర్తి, ప్రిన్సిపాల్ ఎస్.లీనా, స్టాఫ్, విద్యార్థినులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# సమీక్షలతో ముగిసిన గుడ్లవల్లేరు మండల పరిషత్ సమావేశం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గురువారం ఎంపిపి కొడాలి సురేష్ అధ్యక్షతన గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం చర్చాగోష్టిగా జరిగింది. ఎంపిడిఓ టి విజయసారధి ఆయా శాఖల అధికారులతో తమ ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు వివరింపచేసారు. లేబర్ వెల్ఫేర్ శాఖ అధికారి ఈ- శ్రమ్ కార్డులు ప్రతి కార్మికుడు నమోదై పొందుకోవాలంటూ వివరించారు. అలాగే పశుసంవర్ధక శాఖ అధికారిణి వీణ మాట్లాడుతూ పెంపుడు కోళ్ళు, కోళ్ళ ఫారాలలో వస్తున్న వ్యాధులపట్ల అప్రమత్తమై సమాచారం అందిస్తే నివారణా సూచనలు, వైద్యం చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు పలు అంశాలపై చర్చ లేవనెత్తి జరగవలసిన అభివృద్ధి గురించి, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో తమ ప్రమేయం, సమాచారం లేకుండా చేయడంపై ఎంపిపి, ఎంపిడిఓలకు విన్నవించారు. ఇదే విషయమై ఉలవలపూడి, పెంజెంద్ర సర్పంచుల మధ్యలో వాదోపవాదాలు జరుగగా ఎంపిపి సురేష్, ఎంపిడిఓ సారధిలు సమాచారం అందచేసే విధంగా చర్యలు చేపడతామంటూ సర్దిచెప్పారు. పంచాయతీ రాజ్ జెఇ నాగేశ్వరరావు సైతం తమ శాఖ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు తెలియపరచే నిర్వహిస్తామన్నారు. గుడివాడ నుండి ముదినేపల్లి, ముదినేపల్లి నుండి గుడివాడకు గుడ్లవల్లేరు కళాశాలల విద్యార్థుల కొరకు ప్రత్యేక షటిల్ సర్వీసులు గుడివాడ ఆర్టీసి డిపో వారు నడపాలంటూ ప్రజాప్రతినిధులు లేవనెత్తగా డిపో మేనేజరుకు తెలియపరచి చర్యలు చేపట్టాలంటూ ఆర్టీసీ ప్రతినిధి బెజవాడ సురేష్ ను ఎంపిడిఓ కోరారు. సర్పంచులు కోట ప్రోలు నాగు, పామర్తి భాస్కరరావు, రేమల్లి తాతబ్బాయ్, గళ్ళా అక్కయ్య, జన్ను లక్ష్మీ రాణి, బొట్ల వీరమ్మ తదితరులు, తహశీల్దార్ బి.లోకరాజు, గుడివాడ ఎసిడిపిఓ, వ్యవసాయ శాఖ ఏఓ సునీల్, ఉపాధిహామీ ఎపిఒ రామ్ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు ఎజెఎల్ నరసింహారావు, కరీమ్, ఎలీషారావు, సుధారాణి, మస్తాన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భీమా రంగంలో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెంచాలి




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100% పెంచాలని కేంద్ర ప్రభుత్వ బిల్లును వ్యతిరేకించడంతోపాటు నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ అభిప్రాయాలు సమావేశంలో చర్చించారు ఈ నెల 9 10 తేదీలలో రాజస్థాన్లోని అజ్మీర్లో 19 వ త్రైమాసిక సమావేశం నిర్వహిస్తున్నట్లు ట్రేడ్ యూనియన్ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ సెంట్రల్ కమిటీ సభ్యులు అద్దంకి సాంబశివరావు గురువారం విలేకరులకు చెప్పారు. అజ్మీర్లో ఎన్ఓఐడబ్ల్యూ యొక్క 19వ భారత త్రైవార్షిక సమావేశం.. భారతీయ జీవిత బీమా సంస్థ లో 1969 నుండి జాతీయ భావాలతో కూడిన ట్రేడ్ యూనియన్ నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ పనిచేస్తుందని నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ రాజస్థాన్లోని అజ్మీర్ లో 19వ త్రైవార్చిక సమావేశం నిర్వహిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన సుమారు 1200 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారని ఈ సమావేశంలో బీమా ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించనున్నారు అని అన్నారు. క్లాస్ 3, నాలుగో తరగతి ఉద్యోగుల తక్షణ నియామకం. 1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం(ఓ పి ఎస్). వర్తింప చేయటం. వివిధ అంశాలపై ఎల్ఐసి ద్వారా సమాచార భాగస్వామ్య సమావేశం ఇన్ఫర్మేషన్ తాత్కాలిక, రోజువారి ఉద్యోగుల క్రమబద్ధీకరణ పెన్షనర్లకు సంబంధించిన వివిధ సమస్యలు బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100% కి పెంచాలని కేంద్ర ప్రభుత్వ బిల్లును వ్యతిరేకించటంతో పాటు నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇన్సూరెన్స్ వర్కర్స్ అభిప్రాయాలను కూడా ఈ సమావేశం చర్చిస్తారు అన్నారు.ఈ సమావేశం జరిగే ప్రదేశం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆడిటోరియం, జె జె ఎల్ ఎన్ మెడికల్ కాలేజ్, అజ్మీర్,. అజ్మీర్ డివిజనల్ కార్యకర్తలు ఈ సమావేశం విజయవంతం కావడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అజ్మీర్లోని ఎల్ఐసి డివిజన్ కార్యాలయం ముందు భారీ గేట్ మీటింగ్ నిర్వహించబడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి 90 మంది ప్రతినిధుల బృందం ఈ సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

# కూటమి అభ్యర్థి ఆలపాటికి భారీ మెజారిటీని అందజేయాలి





**నందిగామ, జనవరి 6, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు బుధవారం క్లస్టర్, యూనిట్ ఇన్ చార్జీలు సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్యనేతలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్ ఛార్జి మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు తో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో ఎన్నికలు అంటేనే తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత ఉంటుంది మొన్న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాధారణ ఎన్నికలలో ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ ను చాలా చక్కగా సమర్థవంతంగా నిర్వహించం. మంచి వ్యక్తి సమాజసేవకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూటమి తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిగా పోటీ చేస్తునందున అయన నియోజకవర్గం నుంచి అత్యంత భారీ మెజారిటీ ని అందించే దిశ గా అందరూ కలిసికట్టుగా పని చేయాలి. ప్రతి ఓటును వెరిఫికేషన్ చేయాలి ఏ ఒక్క ఓటును కూడా అశ్రద్ధ చేయకుండా ప్రతిఒక్కరు సమన్వయంతో పని చేసుకుంటూ పోవాలి. ఓటు వేసే విధానాన్ని కూడా చాలా జాగ్రత్తగా ఓటరు కు వివరించాలి పోలింగ్ బూత్ సెంటర్ లో ఓటు వేసే ముందు అధికారులు సూచన మేరకు ఓటు ను వినియోగించుకోవాలి. రేపు గుంటూరు కలెక్టర్ గారి కార్యాలయంలో కూటమి అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేయనున్న ఆల పాటి రాజేంద్రప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి నందిగామ నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్ళలసినదిగా తెలియజేశారు.

## గుడివాడ - కంకిపాడు రహదారి అభివృద్ధికై సంతకాల సేకరణ

**గుడివాడ, మేజర్ న్యూస్ :** గుడివాడ– కంకిపాడు ప్రధాన రహదారి అభివృద్ధి ని కోరుతూ భవిష్యత్ భద్రతాదళం అధ్యక్షుడు వైవీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమం ఉధృతంగా కొనసాగుతోంది. భద్రతాదళం సభ్యులు తాహేర్ భాషా తదితరులు బంటుమిల్లి రోడ్డులో వివిధ వ్యాపార, వాణిజ్య దుకాణాలకు వెళ్ళి పోస్టుకార్డు ఉద్యమాన్ని వివరించి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వ్యాపారులు, ప్రజలు మద్దతు తెలియజేశారు. భద్రతాదళం 2022వ సంవత్సరంలో హైకోర్టులో వేసిన ప్రజావాద్యం కేసును వెంటనే విచారణ జరపాలని హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి పోస్టుకార్డుల ద్వారా ప్రజలు వినతులను పంపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లా డుతూ గుడివాడ–కంకిపాడు రోడ్డును నిర్మించాలని సంతకాల సేకరణ కార్య క్రమాన్ని నిర్వహించిన తర్వాత ప్రభుత్వం నుండి నిధులు మంజూర య్యాయ న్నారు. అయితే ఈ నిధులతో 21కిలోమీటర్ల మేర ఉన్న రోడ్డును నిర్మించ కుండా కేవలం 5కిలోమీటర్ల రోడ్డును నిర్మించడానికి సగం నిధులను ఖర్చు చేశారన్నారు. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఇప్పటికే



హైకోర్టులో ప్రజావాద్యం వేశామన్నారు. దీన్ని వెంటనే విచారణ చేపట్టాలని పోస్టుకార్డు ఉద్యమం చేస్తున్నామని, రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మించే వరకు భద్రతాదళం పోరాటం కొనసాగుతుందని మురళీకృష్ణ తెలిపారు.



## పట్టుదలగా పనిచేసి లక్ష్మణరావును గెలిపించుకోవాలి

**గన్నవరం, జనవరి 6, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టుదలగా పనిచేసే పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతపై ఉందని పలు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురు వా రం స్థానిక సిఐటియు కార్యాలయంలో లక్ష్మణరావు గెలుపు కోసం పలు ప్రజా సంఘాల నాయకులతో సమా వేశం జరిగింది. సిఐటియు నాయకులు వై. నరసిం హారావు మాట్లాడుతూ... ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. డీఎస్సీ పరీక్ష పెట్టి అర్హులకు ఉద్యోగాలు ఇస్తామని పాలకులు మొదటి సం తకం చేశారు కానీ అమలు మరిచారని విమర్శించారు. అధికార పార్టీలో సీట్లు ఇవ్వని వారిని తీసుకువచ్చి ఎ మ్మెల్సీగా పోటీలు పెట్టారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రాజకీయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుం దని చెప్పారు. ప్రభుత్వం ఏడు మాసాల పాలన ల్లో ప్రభుత్వ ఉద్యోగాలు భక్తి కాలేదనీ, దీంతో యువతలో తీవ్ర సంతృప్తి పెరుగుతోందన్నారు. ఉద్యోగుల్లోనూ క్రమ క్రమంగా ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుంద న్నారు. ఎందుకంటే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మాటలు తప్ప చేతలు లేవన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నేతలు మాయ మాటలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు కోసం వారిని రంగంలోకి దించే పని చేస్తున్నారని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు జరిగే పోరాటంలో కేఎస్ లక్ష్మణరావు కీలకపాత్ర పోషిస్తున్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ గెలిస్తేనే యువతకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ఎన్నికలకు సమయం చాలా తక్కువగా ఉందని, ప్రజా సంఘాల నాయకులు ఎప్పటినుంచి పనిలోకి దిగి పట్ట భద్రులైన యువకులను, ఉద్యోగులు, ఉపాధ్యాయులను కలుసుకొని లక్ష్మణరావు గెలుపుకు కృషి చేయాలని కో రాలన్నారు. 10 న జరిగే లక్ష్మణరావు నామినేషన్లు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్, గన్నవరం మం డల ప్రధాన కార్యదర్శి రాజబాబు, పి. ప్రసాద్, ప్రజా సంఘా ల నాయకులు టి. వి. లక్ష్మణ స్వామి, అనుమోలు వెంక టేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు ఆర్టీసీ గుడివాడ డిపో ప్రత్యేక బస్సు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ గుడి వాడ డిపో బస్టాండ్ నుండి మహా కుంభమేళ ప్రయాగరాజ్ కు ప్రత్యేక నాన్ ఏసి స్లీపర్ బస్సును ఏర్పాటు చేసినట్లు గుడివాడ డిఎం గుదే రాజేష్ తెలిపారు. అలాగే ఫిబ్రవరి 11న 2 గంటలకు బయలుదేరే మహాకుంభమేళా ప్రత్యేక బస్సు 7 రోజుల పాటు పవిత్ర పుణ్య క్షేత్రములను దర్శించుకుంటూ 18వ తేదీన గుడివాడ చేరుకుంటుందని, పూరి, కోణార్క్, ప్రయాగరాజ్ – కుంభమేళా, వారణాసి, గయ, అయోధ్య బాల రామాలయం దర్శ నం ప్రయాగ రాజ్ మరియు కాశీ క్షేత్రములలో ఒక రోజు బస, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారాలతో కలిపి సూపర్ లగ్జరీ బస్సుకు రు.12,500 లు, నాన్ ఎసి స్లీపర్ బస్సుకు రు.15,500 లు ఒక్కొక్క రికి టిక్కెట్టు వెల వుంటుందని డిఎం రాజేష్ తెలిపారు. బృందాలుగా ఏర్పడిన యెడల వారి గ్రామాల వద్దకే బస్సులను ఏర్పాటు చేస్తామని వివరాలకు ఎఎంటి ఫోన్ నెం. 7382903299, బెజవాడ సురేష్ ఫోన్ నెం. 9494759318 లను సంప్రదించి బుక్ చేసుకోవాలని డిఎం కోరారు.

## స్వచ్ఛ చల్లపల్లికి రూ.50 వేలు విరాళం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** గ్రామాన్ని స్వచ్ఛ సుందర చల్లపల్లి గా తీర్చి దిద్దెందుకు జరుగుతున్న మహా ఉద్యమానికికి తనవంతు సహకారం అందించారు. 91 ఏళ్ళు వయసున్న మాజీ కార్మిక నాయకుడు మిక్కిలినేని పాపరావు. నిర్విరమంగా కొన సాగిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమానికి గతంలో రూ. 50 వేలు విరాళం ఇచ్చిన పాపారావు గురువారం మరో రూ. 50 వేలు చేక్ ను స్వచ్ఛ సుందర చల్లపల్లి రథ సారధి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ కు అందించి అయన దాత్రుత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మిక్కిలినేని మధు, మిక్కిలినేని శశి నిఖిల్ ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్ పాపారావు కు కృత్ఞతలు తెలిపారు.

## మినుము పంటలో సస్యరక్షణ కీలకం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** మినుము పంటలో సస్య రక్షణ కీలకమని ఘంట సాలకు చెందిన కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డాక్టర్ సుధారాణి సూచించారు. ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తలు డా. సుధా రాణి, డా. రేవతి, డా. వెంకట లక్ష్మీ స్థానిక మోపిదేవి మండలం లోని శివరామపురం, వెంకటాపురం గ్రామాలలో మినుము పంటను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మినుము పంటను కాండం గజ్జి తెగులు ఆశించి నష్టపరుస్తుందని, మొక్కలు వడలి చనిపోతున్నాయని తెలిపారు. నీటి తడి అందిన తర్వాత మొక్కలు చనిపోయి తెగులు వ్యాప్తి ఎక్కువ అవుతుందని, దీని నివారణకు మెటలాక్సిల్ం మాంకోజెబ్ మందును 300 గ్రా. లేదా టెబ్యుకొనజోల్ 300 మీ.లీ ఎకరానికి చొప్పున నేల తడి చేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఆకులపైన పిచికారీ చేసుకుంటే ఈ తెగులు ఉధృతి తగ్గదని తప్పనిసరిగా నేలను మందుతో తడపాలని సూచించారు తద్వారా శీలేంద్రం వ్యాప్తి తగ్గుతుందని సుధా రాణి వివరించారు. మినుము పంటలో పొగాకు లద్దె పురుగు, పూత పురుగు ఉధృతి కూడా అధికంగా గమినిస్తున్నామని, దీని నివారణకు వేప సంబంధిత మందులను (1500 పి పి ఎం ) ఎకరానికి ఒక లీటరు చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. తద్వారా తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా, పెట్టిన గుడ్లు పొదగకుండా పిల్ల పురుగుల ఉధృత్తి తగ్గించుకోవచ్చు అని తెలియచేసారు. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు స్పైనోసాడ్ 60 మి. లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి. లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. ఎకరానికి పిచికారీ చేసుకోవాలని వివరించారు.

## ఉద్యాన మొక్కల పెంపకంపై అవగాహన




**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం నందు ఉద్యాన మొక్కల పెంపకం పై విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా. నవీన్ ఆధ్వర్యంలో డా. సుధారాణి అధ్యక్షతన గురువారం అవగాహన నిర్వహించారు. సమన్వయకర్త డా డి. సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రం యొక్క విధుల వివరాలు, పనితీరు కేంద్రంలో జరుగుతున్న కార్యక్రమాలు తెలిపారు. మినుములో వచ్చు తెగుళ్ళ , పురుగులు విత్తన ఉత్పత్తిని గురించి చర్చ గోష్ఠి నిర్వహించి, క్షుణ్ణంగా వివరించారు. వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా. నవీన్, డా. వి. మంజు వాణీ, డా. యశ్వంత్ కుమార్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన డెమో యూనిట్స్ అనగా ఉద్యాన విభాగ షేడ్ నెట్ లో మొక్కల పెంపకం, వివిధ మినుము బంతి కూరగాయల రకాలు, న్యూట్రి గార్డెన్, కోళ్ల పెంపకం, మేకల పెంపకం, పాడి, కోరమేను చేపల పెంపకం మొదలగునవి చూపిస్తూ.. వివరణ ఇచ్చారు. ఈ సందర్శనలో శాస్త్రవేత్తలు డా. కె. రేవతి, డా. ఎం. వెంకట లక్ష్మీ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..

# పారిశుధ్య నిర్వహణకు మినీ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్









**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు మినీ ట్రాన్ఫర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా సాంబమూర్తి రోడ్, ధర్నా చౌక్, పూర్ణా నంద పేట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం సాంబమూర్తి రోడ్లో ఏర్పాటుచేసిన మినీ గార్బేజ్ ట్రాన్ఫర్ స్టేషన్ను పరిశీలించారు, అటువంటి గార్బేజ్ స్టేషన్లు నగరంలో అవసరమైన ప్రతి చోట ఏర్పాటు చేయాలని, సాంబమూర్తి రోడ్ లో ఉన్న మినీ గార్బేజ్ ట్రాన్ఫర్ స్టేషన్ ముందు అందంగా కనిపించేందుకు, కాలుష్యాన్ని అరికట్టేందుకు పచ్చటి మొక్కల్ని పెట్టే ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సాంబమూర్తి రోడ్డు వద్ద గల పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు. నిత్యం పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రంగా, మరమ్మతులు లేకుండా చూసుకోవాలని అధికారాలను ఆదేశించారు. పూర్ణానంద పేట్ పర్యటించి రోడ్ల పైన ఎటువంటి ఆక్రమణలు జరగకుండా, వ్యాపారస్తులు వారి ప్రాంతాలలోనే వారు వ్యాపారాలు చేసుకునేటట్టు చూసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం ఉన్న అక్రమాణాలను ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ధర్నా చౌక్ వద్ద గల అన్న క్యాంటీన్ ను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణిత సమయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా అన్న క్యాంటీలను తెరవాలని. నిర్ణిత టోకెన్లు అన్ని ప్రజలకు అందేటట్టు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పుప్పాల 11వ వర్ధంతి

### నివాళులర్పించిన ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి, రాజకీయ ప్రముఖులు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు దివంగత పుప్పాల ఆంజనేయులు 11వ వర్ధంతి కార్యక్రమాలను, మిత్రులు అభిమానుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పాటిమీద గల పుప్పాల ఆంజనేయులు విగ్రహానికి ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, పలు రాజకీయ పార్టీల ప్రముఖులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజకీయంగా పుప్పాల ఆంజనేయులు చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. నిబద్ధతగల రాజకీయాలతో 11 ఏళ్లు గడిచినా అభిమానుల మనసుల్లో ఆంజనేయులు చెరగని ముద్ర వేసుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సానా భోగేశ్వర రావు, జోగా సూర్య ప్రకాశరావు, గోకోరకొండ బలరాం, విరిశెట్టి నరసింహారావు, సింగిరెడ్డి గగారిన్, విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, పుప్పాల ఆంజనేయులు మిత్రులు, సన్నిహితులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కూటమి శ్రేణుల సమావేశం

**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూటమి శ్రేణులందరూ సీరియస్‌గా తీసుకొని, సమిష్టిగా పనిచేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రు ల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో గుడివాడ పట్టణ కూటమి శ్రేణుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏపీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, తదితర నేతలు పాల్గొని కూటమి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా పట్టభద్రుల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజా ఎన్నికల ప్రచార కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాదుకు ప్రథమ ఓటు వేసేలా అందరూ కృషి చేయాలన్నారు. పట్టణంలో ఉన్న ఓటర్ల జాబితాను వార్డుల వారీగా సర్దుబాటు చేసుకుని సమన్వయంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. ఎస్డబ్ల్యూసి చైర్మన్ రావి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటేశ్వర రావు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు అంతా క్షేత్రస్థాయిలో పనిచేయాలని, ప్రత్యేకమైన శ్రద్ధతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ వైకాపా పాలనలో చట్ట సభల గౌరవాన్ని దిగజార్చారన్నారు. పట్టభద్రులు ఎన్నికల విజయంతో కూటమి సత్తా ఏంటో చాటి చెబుదామని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, గుడివాడ పట్టణ పరిధిలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### శ్రీమత్ చౌడేశ్వరి దేవి మహోత్సవాలకు

# ముస్తాబవుతున్న చలువ పందిళ్లు







**పెడన, మేజర్ న్యూస్ :** దేవాంగ కుల దేవత మాతృకం శ్రీమత్ చౌడేశ్వరి దేవి జ్యోతిర్లింగ మహోత్సవాలు ఈనెల 10 నుండి 13వ తారీకు వరకు పట్టణంలో గల స్థానిక బ్రహ్మపురములో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థానం వద్ద జరుగునని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క ఉత్సవాలు స్థానిక బ్రహ్మపురములో జరిగి సుమారు 16 సంవత్సరాలు గడిచిందని, మరల ఈ యొక్క ఉత్సవాలను ఊటుకూరి ఏకనాథ్ సుధీర్ కుమార్ హేమ కనకదుర్గ నాగరాణి దంపతులు పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు పట్టణము నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి దేవాంగ కులస్తులు భారీగా తరలి వస్తారు. ఈ ఉత్సవాలు 10 వా తారీకు తెల్లవారుజామున(ఆనపూజ)తో ప్రారంభమయ్యి, అదేరోజు సాయంత్రం ఏడు గంటలకు పట్టణమంతా కుమారకం ఊరేగింపు నిర్వహించి, రాత్రి తెల్లవారితే బుధవారం 11వ తారీకు మాఘ శుద్ధ పూర్ణిమ(జయవారం) రాత్రి12:55 ని.లకు నాగ పడిగ రక్షతో అమ్మవారి జ్యోతి ప్రజ్వలన చేసి పట్టణ ప్రధాన రహదారుల గుండా ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో దేవాంగ కుల భక్తులు ఆ జ్యోతి ముందు అలుగు సేవ (కత్తులతో పరాకు) రక్త తర్పణ, భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈ అలుగు సేవా నిర్వహించే భక్తులు అదే రోజు చన్నీటి తలస్నానం చేసి పంచె ధరించి కాలికి గజ్జి కట్టి కళ్ళకు కాటుక పెట్టి బుగ్గన చుక్క పెట్టి పెళ్లి కొడుకు వలె ముస్తాబయి అమ్మవారి ముందు పరాకు కత్తులతో అలుగు సేవను నిర్వహిస్తూ "అలా శాంభమే" రక్షించు తల్లి అని పలుకుతూ ఉంటారు. బ్రహ్మపురం నుండి పట్టణ ప్రధాన రహదారి మీదుగా స్థానిక స్టేట్ బ్యాంక్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో అమ్మవారి జ్యోతి నీ నిలబెట్టి అక్కడ అంగరంగ వైభవంగా అలుగు సేవా నిర్వహిస్తూ భారీ బాణాసంచితో ఊరేగింపు నిర్వహిస్తారు. ఊరేగింపు అయిన మనసుటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు ఆ ప్రాంత పురవీధుల్లో సుమారు 25 వేల మందికి అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం మురుసటి రోజు అనగా 13వ తేదీన మధ్యాహ్నం కూడా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి, అదే రోజు సాయంత్రం 7 : 45 నిమిషాలకు శ్రీమత్ చౌడేశ్వరి దేవి నగరోత్సవము అనగా (కత్తుల ఊరేగింపు) కార్యక్రమాన్ని నిర్వహించి స్వస్తి పలుకుతారు. యొక్క కార్యక్రమాలకు చుట్టుప్రక్కల జిల్లాల నుండి, గ్రామాల నుండి లక్షలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శించుకుని ఆమె కృపాకటాక్షాలు పొందుతారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999